క్లుప్తంగా

గరిడేపల్లి ఎస్‌ఐగా చలిగంటి నరేష్


బాధ్యతలు స్వీకరిస్తున్న ఎస్‌ఐ నరేష్

గరిడేపల్లి : గరిడేపల్లి నూతన ఎస్‌ఐ– 2గా చలిగంటి నరేష్ గురువారం బాధ్యతలు చేపట్టారు. నరేష్ వీఆర్ నుంచి బదిలీపై గరిడేపల్లికి వచ్చారు. గరిడేపల్లి ఎస్‌ఐ– 2గా విధులు నిర్వహించిన ఎస్‌ఐ ఎస్‌కె ఇబ్రహీం వీఆర్‌కు వెళ్లారు.

ప్రభుత్వ భూమిని ఆక్రమిస్తే చర్యలు


ప్రభుత్వ భూమిలో గుడిసెలు వేసుకున్న వారితో మాట్లాడుతున్న ఎస్‌ఐ రవీందర్

నేరేడుచర్ల : ప్రభుత్వ భూములను ఆక్రమిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని నేరేడుచర్ల ఎస్‌ఐ రవీందర్‌నాయక్ అన్నారు. మున్సిపాలిటీలోని ప్రభుత్వ భూముల్లో గుడిసెలు వేసుకున్న వారితో గురువారం ఆయన మాట్లాడారు. అక్రమంగా గుడిసెలు వేసుకుంటే చర్యలు తీసుకుంటామన్నారు. గుడిసెలను వెంటనే తొలగించాలని హెచ్చరించారు.

సహజసిద్ధ పద్ధతులతో సమీకృత వ్యవసాయం

నడిగూడెం : సహజసిద్ధ పద్ధతులతో సమీకృత వ్యవసాయం చేయవచ్చని అభ్యుదయ రైతు, రాష్ట్ర స్థాయి ఉత్తమ సేంద్రియ రైతు వాసికర్ల శేషుకుమార్ అన్నారు. గురువారం మండల కేంద్రంలో సిరి ఫౌండేషన్ ఆధ్వర్యంలో ప్రకృతి వ్యవసాయంపై నిర్వహించిన అవగాహన సదస్సులో ఆయన మాట్లాడారు. పెట్టుబడి లేకుండా అందుబాటులో ఉన్న సహజ వనరులతో ప్రకృతి వ్యవసాయం చేయవచ్చన్నారు. తక్కువ స్థలంలో ఎక్కువ పంటలు పండిస్తూ అధిక ఆదాయం పొందవచ్చని చెప్పారు. భూసారం పెరగాలంటే పచ్చిరొట్ట ఎరువులు వేయాలని, జీవామృతం, ఘన జీవామృతం, ఉపయోగించాలని సూచించారు. కార్యక్రమంలో స్థానిక ఎంపీటీసీ సభ్యుడు గుండు శ్రీనివాస్, రైతులు పందిరి వెంకటరెడ్డి, ఎలకా రామిరెడ్డి, జానీ, వెంకటరెడ్డి, లక్ష్మణ్, సిరి ఫౌండేషన్ ప్రతినిధి గోపి, తదితరులు పాల్గొన్నారు.

ఉత్తమ కోఆర్డినేటర్‌గా మేకల నాగరాజు

నడిగూడెం : మండలంలోని చెన్నకేశ్వాపురం గ్రామానికి చెందిన సీఎస్‌సీ నిర్వాహకుడు మేకల నాగరాజు ఉత్తమ కోఆర్డినేటర్‌గా ఎంపికయ్యాడు. 2023– 24 ఏడాదికి గాను టెలీ లా సర్వీస్‌లో ఉత్తమ ప్రతిభ కనబరచినందుకు గాను గురువారం హైదరాబాద్‌లోని సెస్ ఆడిటోరియంలో సీఎస్‌సీ హెడ్ సునీల్‌రెడ్డి చేతుల మీదుగా నాగరాజు ఉత్తమ పురస్కారం అందుకున్నాడు. ఈ సందర్భంగా ఆయనను చెన్నకేశ్వాపురం గ్రామపెద్దలు అభినందించారు.

సీసీ కెమెరాల ఏర్పాటుకు పూర్వ విద్యార్థుల సాయం


విరాళం అందజేస్తున్న పూర్వ విద్యార్థులు

మునగాల : మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 1981– 82 విద్యా సంవత్సరంలో పదవ తరగతి పూర్తి చేసిన పలువురు విద్యార్థులు ఆ పాఠశాలలో సీసీ కెమెరాల ఏర్పాటుకు గురువారం రూ.పదివేల విరాళాన్ని పాఠశాల ప్రధానోపాధ్యాయుడు దండు సీతారామరాజుకు అందజేశారు. కార్యక్రమంలో పూర్వ విద్యార్థులు ఎర్ర అంజన్‌రెడ్డి, కర్నాటి సుధాకర్, నల్లపాటి శ్రీనివాస్, గాడిపర్తి ఉమామహేశ్వరరావు, ఉపాధ్యాయులు షేక్ ఫాతిమా, వి.గోవర్ధన్, వై.జ్యోతి, షేక్ జాఫర్, విద్యా భవాని, నాగమణి, వైవి.నారాయణరెడ్డి, రాజేంద్రప్రసాద్, పద్మ, ఉషారాణి పాల్గొన్నారు.

మైక్రో ఫైనాన్స్ మోసాలను అరికట్టాలి

నేరేడుచర్ల : మైక్రో ఫైనాన్స్ మోసాలను అరికట్టాలని బీఎస్పీ మహిళా విభాగం నియోజకవర్గ అధ్యక్షురాలు యడవెల్లి కృష్ణవేణి కోరారు. గురువారం నేరేడుచర్లలో ఆమె విలేకరుల సమావేశంలో మాట్లాడారు. పలువురు ఇంటి పేపర్లు, ఆధార్ కార్డు, బాండ్ పేపర్లను తాకట్టు పెట్టుకొని తక్కువ వడ్డీతో రుణాలు ఇస్తున్నారని, తిరిగి చెల్లించే సమయంలో అధిక వడ్డీలు వేస్తున్నారని, చెల్లించకపోతే ఇళ్లు, ఇళ్లలోని సామన్లు జప్తు చేస్తున్నారని తెలిపారు. మైక్రో ఫైనాన్స్ పేరుతో మహిళలను మోసం చేస్తున్న వారిపై ప్రభుత్వం, పోలీస్ యంత్రాంగం చర్యలు తీసుకోవాలని కోరారు. సమావేశంలో బీఎస్పీ నాయకులు సతీష్‌రెడ్డి, నాగార్జున తదితరులు ఉన్నారు.

సభ్యత్వాలు నమోదు

నడిగూడెం : ఇళ్లు లేని పేదలకు ఇళ్లు మంజూరు చేయాలని తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి మట్టిపల్లి సైదులు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. గురువారం రామాపురంలో సభ్యత్వ నమోదును ఆయన ప్రారంభించి మాట్లాడారు. సంఘం రాష్ట్ర నాయకుడు ఏనుగుల వీరాంజనేయులు, పులుసు సత్యం, జానయ్య, రామకృష్ణారెడ్డి ఉన్నారు.

మహిళలు స్వశక్తితో ఎదగాలి

హుజూర్‌నగర్‌రూరల్ : మహిళలు స్వశక్తితో ఎదగాలని ఎంపీపీ గూడెపు శ్రీనివాస్ అన్నారు. గురువారం హుజూర్‌నగర్ మండల కేంద్రంలోని మహిళా సమాఖ్య కార్యాలయంలో నిర్వహించిన మహిళా దినోత్సవంలో ఆయన పాల్గొని మాట్లాడారు. అనంతరం మహిళా సమాఖ్య అధ్యక్షురాలిని సన్మానించారు. ఈ కార్యక్రమంలో మహిళా సమాఖ్య అధ్యక్షురాలు నాగమ్మ, ఏపీఎం చీకూరి స్వరూప, రాణి, సీసీలు, గ్రామ సంఘ బంధం అధ్యక్షురాళ్లు, మహిళలు తదితరులు పాల్గొన్నారు.

మహిళలు అన్ని రంగాల్లో అభివృద్ధి చెందాలి

కోదాడ : మహిళలు అన్ని రంగాల్లో అభివృద్ధి చెందాలని కోదాడ మున్సిపల్ కమిషనర్ అంబటి రమాదేవి, చైర్ పర్సన్ సామినేని ప్రమీల కోరారు. అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకొని గురువారం కోదాడ మున్సిపల్ కార్యాలయంలో నిర్వహించిన సమావేశంలో వారు మాట్లాడారు. ఈ సందర్భంగా మున్సిపల్ కార్మికులు, ఉద్యోగులు వారిని ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో కౌన్సిలర్లు, మహిళలు పాల్గొన్నారు.

మిట్స్ కళాశాలలో మహిళా దినోత్సవం

చిలుకూరు : మండలంలోని మిట్స్ ఇంజనీరింగ్ కళాశాలలో గురువారం అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని ఘనంగా జరుపుకున్నారు. ఈ సందర్భంగా విద్యార్థినులు కేక్ కట్ చేసి ఒకరికొకరు శుభాకాంక్షలు చెప్పుకున్నారు. కార్యక్రమంలో కళాశాల సెక్రటరీ, కరస్పాండెంట్ మధిర ప్రీతిరెడ్డి, వైస్ చైర్మన్ గౌతమ్‌రెడ్డి, ప్రిన్సిపాల్ ఉమామేశ్వరరావు, వైస్ ప్రిన్సిపాల్ నర్సిరెడ్డి, వివిధ విభాగాల అధిపతులు, అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

ఎంపీటీసీ సభ్యులకు సన్మానం

మునగాల : మహిళా దినోత్సవం సందర్భంగా మండల కేంద్రంలోని రైతు వేదికలో గురువారం జిల్లా గ్రామీణాభివృద్ధి సంస్థ ఆధ్వర్యంలో మండల కేంద్రానికి చెందిన ఎంపీటీసీ సభ్యులు ఉప్పుల రజిత, కాసర్ల కల్పనతో పాటు పలువురు మహిళలను సత్కరించారు. కార్యక్రమంలో తహసీల్దార్ వి.ఆంజనేయులు, ఎంపీడీఓ కె.రమేష్ దీన్‌దయాళ్, మహిళా సమాఖ్య మండల అధ్యక్షురాలు సరస్వతి, ఏపీఓ శైలజ, మహిళలు పాల్గొన్నారు.


కోదాడ : మున్సిపల్ చైర్ పర్సన్, కమిషనర్‌ను సన్మానిస్తున్న ఉద్యోగులు

మండల పరిషత్ కార్యాలయంలో..

గరిడేపల్లి : మండల పరిషత్ కార్యాలయంలో ఎంపీడీఓ వనజ ఆధ్వర్యంలో మహిళా దినోత్సవాన్ని గురువారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మండల పరిషత్, ఉపాధి హామీ, సంఘ బంధం, పంచాయతీ సిబ్బందిని సన్మానించారు. కార్యక్రమంలో అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

చైతన్యవంతమైన సమాజాన్ని నిర్మించాలి

నేరేడుచర్ల : మహిళలు చైతన్యవంతమైన సమాజాన్ని నిర్మించేందుకు కృషి చేయాలని మహిళా సమాఖ్య సూర్యాపేట జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ ఏ.లక్ష్మి అన్నారు. అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా గురువారం మున్సిపాలిటీలోని రాంపురం రోడ్డులోని సీపీఐ కార్యాలయం వద్ద మహిళా సమాఖ్య పతాకాన్ని ఆమె ఆవిష్కరించి మాట్లాడారు. అనంతరం మున్సిపల్ వైస్ చైర్ పర్సన్ అలక సరిత, కౌన్సిలర్ నూకల సుగుణమ్మలను సత్కరించారు. కార్యక్రమంలో మహిళా సమాఖ్య సభ్యులు పులివెందుల అరుణ, సత్యావతి, లక్ష్మమ్మ, వెంకటమ్మ, వెంకమ్మ, శ్రావణి, వెంకట్రావమ్మ, శిరీష, నవీత తదితరులు ఉన్నారు.

న్యూప్రజ్ఞ పాఠశాలలో..

మునగాల : మండల కేంద్రంలోని న్యూప్రజ్ఞ హైస్కూల్‌లో గురువారం అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పాఠశాల కరస్పాండెంట్ కాంసాని కృష్ణమూర్తి మాట్లాడుతూ మహిళలు అన్ని రంగాల్లో అభివృద్ధి చెందినప్పుడే దేశం పురోభివృద్ధి చెందుతుందన్నారు. అనంతరం మహిళా ఉపాధ్యాయులను, వేడుకల్లో వివిధ పాత్రలు పోషించిన విద్యార్థులను శాలువాతో ఘనంగా సత్కరించారు.



నేరేడుచర్ల : వైస్ చైర్ పర్సన్, కౌన్సిలర్‌లను సన్మానిస్తున్న మహిళా సమాఖ్య సభ్యులు

వెలుగు కార్యాలయంలో..

నడిగూడెం : మండల కేంద్రంలోని వెలుగు కార్యాలయంలో గురువారం అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని ఘనంగా జరుపుకున్నారు. ఈ సందర్భంగా తహసీల్దార్ హేమామాలిని, ఏపీఎం రామలక్ష్మిలను ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

పీఓడబ్ల్యూ ఆధ్వర్యంలో..

కోదాడరూరల్ : కోదాడ పట్టణ పరిధిలోని కొమరబండలో పీఓడబ్ల్యూ (ప్రగతి శీల మహిళా సంఘం) ఆధ్వర్యంలో గురువారం ప్రపంచ మహిళా దినోత్సవం నిర్వహించారు. ఈ సందర్భంగా మహిళల హక్కుల కోసం అసువులు బాసిన వీరవనితలకు నివాళులర్పించారు. కార్యక్రమంలో పీఓడబ్ల్యూ సంఘం గ్రామ అధ్యక్షురాలు మద్దెల సరిత, మద్దెల నాగమ్మ, రుంజా లక్ష్మమ్మ, నాగమణి, రోజా, మేరమ్మ, రేణుక, సోమమ్మ, రాణి, అన్నమ్మ తదితరులు ఉన్నారు.

మహిళా మండలి కార్యాలయంలో..

కోదాడలోని మహిళా మండలి కార్యాలయంలో గురువారం ప్రపంచ మహిళా దినోత్సవం నిర్వహించారు. ఈ సందర్భంగా నూతనంగా ఎన్నికైన ఎంపీపీ మల్లెల రాణిని సన్మానించారు. మహిళా మండలి అధ్యక్షురాలు నూనె సులోచన, జెడ్పీటీసీ మందలపు కృష్ణకుమారి, కల్లూరి పద్మజ, రమాదేవి, విజయ, శైలజ, కృష్ణవేణి, లీలావతి, దేవి, హైమావతి తదితరులు ఉన్నారు.


హుజూర్‌నగర్‌రూరల్ : మహిళా సమాఖ్య అధ్యక్షురాలిని సన్మానిస్తున్న ఎంపీపీ శ్రీనివాస్


మునగాల : ఎంపీటీసీ రజితను సన్మానిస్తున్న మహిళా సమాఖ్య అధ్యక్షురాలు, తదితరులు


గరిడేపల్లి : మహిళా సిబ్బందిని సన్మానిస్తున్న ఎంపీడీఓ వనజ

విద్యార్థులే ఉపాధ్యాయులుగా..


నడిగూడెం : స్వపరిపాలన వేడుకలో విద్యార్థులతో ఉపాధ్యాయులు


గరిడేపల్లి : అబ్బిరెడ్డిగూడెం ప్రాథమిక పాఠశాలలో..


మోతె : బుర్కచర్లలోని ప్రాథమికోన్నత పాఠశాలలో..

నడిగూడెం : మండలంలోని చెన్నకేశ్వాపురం ప్రాథమిక పాఠశాలలో గురువారం స్వపరిపాలన దినోత్సవాన్ని ఘనంగా జరుపుకున్నారు. ఈ సందర్భంగా విద్యార్థులు ఉపాధ్యాయులుగా మారి తోటి విద్యార్థులకు పాఠాలు బోధించి ఆకట్టుకున్నారు. కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయుడు దాసరాజు సురేష్, ఉపాధ్యాయురాలు మారోజు శ్రీలత, విద్యార్థులు పాల్గొన్నారు.

అబ్బిరెడ్డిగూడెంలోని ప్రాథమిక పాఠశాలలో..

గరిడేపల్లి : మండలంలోని అబ్బిరెడ్డిగూడెం ప్రాథమిక పాఠశాలలో గురువారం స్వపరిపాలన దినోత్సవాన్ని ఘనంగా జరుపుకున్నారు. కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు సైదిరెడ్డి, ఉపాధ్యాయులు శేఖర్, రాంబాబు, విద్యార్థులు పాల్గొన్నారు.

బుర్కచర్లలోని ప్రాథమికోన్నత పాఠశాలలో..

మోతె : మండలంలోని బుర్కచర్ల ప్రభుత్వ ప్రాథమికోన్నత పాఠశాలలో గురువారం స్వపరిపాలన దినోత్సవాన్ని ఘనంగా జరుపుకున్నారు. విద్యార్థులు ఉపాధ్యాయులుగా మారి తోటి విద్యార్థులకు విద్యా బోధన చేశారు. నోడల్ అధికారి బీఎల్ఎన్ చారి, హెచ్ఎం వెంకన్న, ఉపాధ్యాయులు సింహాద్రి, రాము, సురేష్, అరుణ, విద్యార్థులు పాల్గొన్నారు.

సీసీ రోడ్డు, డ్రెయినేజీ నిర్మాణ పనులు ప్రారంభం


మేడారంలో సీసీ రోడ్డు నిర్మాణ పనులను ప్రారంభిస్తున్న జెడ్పీటీసీ నర్సయ్య

నేరేడుచర్ల : మండలంలోని మేడారంలో జాతీయ ఉపాధి హామీ పథకం నిధులు రూ. 15 లక్షలతో చేపట్టిన డ్రెయినేజీ, సీసీ రోడ్డు నిర్మాణ పనులను జెడ్పీటీసీ రాపోలు నర్సయ్య గురువారం ప్రారంభించారు. కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు కొణతం చిన వెంకట్‌రెడ్డి, మున్సిపల్ చైర్మన్ బచ్చలకూరి ప్రకాశ్, నాయకులు రామారావు, కృష్ణయ్య, జ్యోతిబాబు, పాండయ్య, రాకేష్, సత్యనారాయణ, మల్లయ్య, తదితరులు ఉన్నారు.

సీసీ రోడ్డు పనులు ప్రారంభం

హుజూర్‌నగర్ (చింతలపాలెం) : చింతలపాలెం మండలంలోని పాత తమ్మారం నుంచి ఆర్‌అండ్‌ఆర్ సెంటర్ వరకు ఎన్ఆర్ఈజీఎస్ నిధులు రూ.10 లక్షలతో గురువారం చేపట్టిన సీసీ రోడ్డు పనులను కాంగ్రెస్ నాయకులు ప్రారంభించారు. కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు ఎన్.కొండారెడ్డి, జానిమియా, జి.వెంకటరెడ్డి, గని, నర్సిరెడ్డి, నర్సింహారెడ్డి, మౌలాలి, దాదేబుడే, గోవిందరెడ్డి, అంజనేయులు, తదితరులు పాల్గొన్నారు.

సీసీ రోడ్డు పనులకు శంకుస్థాపన

మోతె : మండలంలోని గోల్‌తండాలో గురువారం సీసీ రోడ్డు నిర్మాణ పనులకు కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు కీసర సంతోష్‌రెడ్డి శంకుస్థాపన చేశారు. అనంతరం ఎన్ఆర్ఈజీఎస్, ఎస్‌డీఎఫ్ నిధులతో తండాలో తాగునీటి కోసం బోరు వేయించారు. కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు పులి ఈదయ్య, కార్యకర్తలు పాల్గొన్నారు.

ఇసుక తరలిస్తున్న టిప్పర్ పట్టివేత

కోదాడరూరల్ : అక్రమంగా ఇసుక తరలిస్తున్న టిప్పర్‌ను పట్టుకున్నట్లు కోదాడ రూరల్ ఎస్‌ఐ అనిల్‌రెడ్డి గురువారం తెలిపారు. బుధవారం అర్ధరాత్రి ఏపీలోని నందిగామ మండలం కంచికచర్ల నుంచి ఎలాంటి అనుమతులు లేకుండా కోదాడ వైపు వస్తున్న టిప్పర్‌ను విజిలెన్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్, మైనింగ్ శాఖల అధికారులు గుడిబండ శివారులో పట్టుకున్నట్లు ఆయన తెలిపారు. డ్రైవర్ గుగులోతు రామారావు, టిప్పర్ యజమాని ఇనుపర్తి సుబ్బారావులపై కేసు నమోదు చేసినట్లు ఎస్‌ఐ పేర్కొన్నారు.

నాలుగు ఇసుక ట్రాక్టర్లు..

నేరేడుచర్ల : మండలంలోని చిల్లేపల్లి గ్రామ సమీపంలోని మూసీ నది నుంచి గురువారం ఎలాంటి అనుమతులు లేకుండా ఇసుక తరలిస్తున్న నాలుగు ట్రాక్టర్లను పట్టుకొని కేసు నమోదు చేసినట్లు నేరేడుచర్ల ఎస్‌ఐ రవీందర్‌నాయక్ తెలిపారు. ప్రభుత్వ అనుమతులు లేకుండా ఇసుకను అక్రమంగా రవాణా చేస్తే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.

నేటి నుంచి బాలకోటేశ్వరస్వామి జాతర ప్రారంభం

నడిగూడెం : మండలంలోని వల్లాపురం రెవెన్యూ పరిధిలో 400 ఏళ్ల నాటి శ్రీబాలకోటేశ్వరస్వామి ఆలయంలో ఐదు రోజుల పాటు జాతర జరగనుంది. ఈ సందర్భంగా ఆలయాన్ని ముస్తాబు చేశారు. 8న స్వామివారికి మహన్యాసపూర్వక రుద్రాభిషేకం, రాత్రి 10 గంటలకు స్వామివారి కల్యాణం, 9న ఖమ్మం జిల్లా కూసుమంచి మండలం జక్కేపల్లిలో స్వామివారి ఊరేగింపు, అభిషేకాలు, 10న వల్లాపురంలో స్వామివారి ఊరేగింపు, అభిషేకాలు, 11న అనంతగిరి మండలం చనుపల్లిలో స్వామివారి ఊరేగింపు, అభిషేకాలు, 12న స్వామివారికి వసంత సేవ, అభిషేకాలు, నీరాజన మంత్రపుష్పం నిర్వహించనున్నట్లు నిర్వాహకులు తెలిపారు.

తాగునీటి ఇబ్బందులు లేకుండా చూడాలి

హుజూర్‌నగర్ : మున్సిపాలిటీ పరిధిలో తాగునీటికి ఇబ్బందులు లేకుండా చూడాలని మున్సిపల్ చైర్ పర్సన్ గెల్లి అర్చన రవి అధికారులను ఆదేశించారు. గురవారం పట్టణంలోని మున్సిపల్ కార్యాలయంలో తాగునీటి సమస్యలపై నిర్వహించిన అత్యవసర సమావేశంలో ఆమె మాట్లాడారు. నీటి ఎద్దడి నివారణకు అవసరమయ్యే నిధులను సమావేశంలో తీర్మానించి మంత్రి ఉత్తమ్‌కు పంపుతున్నామని తెలిపారు. సమావేశంలో వైస్ చైర్మన్ కోతి సంపత్ రెడ్డి, కమిషనర్ శ్రీనివాసరెడ్డి, కౌన్సిలర్లు, సిబ్బంది పాల్గొన్నారు.

లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో బల్లాలు ఏర్పాటు

నేరేడుచర్ల : శివరాత్రి సందర్భంగా సోమప్ప దేవాలయానికి వెళ్లే భక్తుల సౌకర్యార్థం మండలంలోని చిల్లెపల్లిలోని సెంటర్‌లో దాత డాక్టర్ ఉపేందర్ సహకారంతో లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో నాలుగు సిమెంటు బల్లాలను గురువారం ఏర్పాటు చేశారు. అనంతరం నేరేడుచర్లలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా మహిళా ఉపాధ్యాయినులకు క్రీడ పోటీలు నిర్వహించి బహుమతులు అందజేశారు. కార్యక్రమంలో లయన్స్ క్లబ్ అధ్యక్షుడు చల్లా ప్రభాకర్‌రెడ్డి, డిస్ట్రిక్ చైర్మన్ బట్టు మధు, కార్యదర్శి జిలకర రామస్వామి, సూర్యనారాయణరెడ్డి, సైదులు, విజయలక్ష్మి, శ్రీనివాస్‌రెడ్డి, విశ్వనాథ్, ఉపాధ్యాయులు మాధవి, నర్సకుమారి, పద్మావతి, శౌరీ, రషీద్, నర్సింహారావు, కల్యాణి, అన్నపూర్ణ, శ్రవంతి, కల్పన, రవికుమార్, సరస్వతి తదితరులు ఉన్నారు.

వైభవంగా నిత్య కల్యాణం

మఠంపల్లి : మట్టపల్లి శ్రీలక్ష్మీనరసింహస్వామి దేవాలయంలో శ్రీరాజ్యలక్ష్మీ చెంచులక్ష్మీ సమేత శ్రీలక్ష్మీనరసింహస్వామి నిత్య కల్యాణాన్ని గురువారం అర్చకులు అత్యంత వైభవంగా నిర్వహించారు. అనంతరం భక్తులకు తీర్థ ప్రసాదాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఆలయ అనువంశిక ధర్మకర్తలు చెన్నూరు మట్టపల్లిరావు, విజయ్‌కుమార్, ఈఓ నవీన్‌కుమార్, అర్చకులు, భక్తులు పాల్గొన్నారు.

పేదలకు ఇళ్ల స్థలాలు ఇవ్వాలి

నేరేడుచర్ల : మున్సిపాలిటీలోని ప్రభుత్వ భూముల్లో పేదలకు ఇళ్ల స్థలాలు కేటాయించడంతో పాటు ఇంటి నిర్మాణానికి రూ.5 లక్షల ఇవ్వాలని పీడీఎస్‌యూ రాష్ట్ర సహాయ కార్యదర్శి ఎర్ర అఖిల్‌కుమార్ కోరారు. గురువారం ఆయన నేరేడుచర్లలో విలేకరులతో మాట్లాడారు. ఆయన వెంట సీపీఐ ఎంఎల్ ప్రజాపంథా నియోజకవర్గ కన్వీనర్ వాసపల్లయ్య, నాయకులు నాగయ్య, హుస్సేన్, సత్తెమ్మ, మరియమ్మ, సుజాత, పావని, లక్ష్మి, ఫాతిమా, తదితరులు ఉన్నారు.

పాస్టర్ల నూతన కమిటీ ఎన్నిక

హుజూర్‌నగర్ : పట్టణంలోని హోప్ పెంతేకొస్తు చర్చిలో గురువారం యునైటెడ్ క్రిస్టియన్ పాస్టర్స్ వెల్ఫేర్ అసోసియేషన్ నూతన కమిటీని ఎన్నుకున్నారు. మండల అధ్యక్షుడిగా పి.జాషువ, ఉపాధ్యక్షుడిగా రాజారావు, కార్యదర్శిగా ఆశీర్వాదం, కోశాధికారిగా షెడ్రక్‌ను ఎన్నుకున్నారు. కార్యక్రమంలో పెద్దలు దేవసహాయం, పాల్, వెంకటరత్నం, దయాకర్, ఆమోసు, పీటర్, ఇస్సాక్, రవికాంత్, జాకోబ్, జోసెఫ్, ఫిలిప్ తదితరులు పాల్గొన్నారు.

● భక్తిభావం చాటుకున్న విద్యార్థులు


మహాశివరాత్రి పర్వదినాన్ని పురస్కరించుకొని కోదాడ పట్టణంలోని తేజ పాఠశాల విద్యార్థులు గురువారం శివలింగం, ఓంకారం, త్రిశూలం ఆకారంలో కూర్చొని భక్తిభావం చాటుకున్నారు. – కోదాడ

జాతర ప్రశాంతంగా జరుపుకోవాలి

● కోదాడ ఎమ్మెల్యే పద్మావతిరెడ్డి


మేళ్లచెరువులో లైటింగ్ ప్రభలను ప్రారంభించి మాట్లాడుతున్న పద్మావతిరెడ్డి

మేళ్లచెరువు : మహాశివరాత్రి జాతరను ప్రశాంతంగా జరుపుకోవాలని కోదాడ ఎమ్మెల్యే పద్మావతిరెడ్డి అన్నారు. మహాశివరాత్రి జాతరలో భాగంగా మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన లైటింగ్ ప్రభలను ఆమె గురువారం రాత్రి ప్రారంభించి మాట్లాడారు. ఆమె వెంట ఎంపీపీ పద్మ సైదేశ్వరరావు, పద్మ గోవిందరెడ్డి, పోశం నర్సిరెడ్డి, వీరారెడ్డి తదితరులు ఉన్నారు.

జాతర ఏర్పాట్లను పరిశీలించిన ఎస్పీ


పోలీసులకు దిశానిర్దేశం చేస్తున్న ఎస్పీ రాహుల్‌హెగ్డే

మేళ్లచెరువు: శ్రీ స్వయంభు శంభులింగేశ్వరస్వామి కల్యాణ మహోత్సవాల సందర్భంగా నిర్వహించే మహాశివరాత్రి జాతరకు ఏర్పాట్లు పూర్తి చేశారు. ఈమేరకు ఏర్పాట్లను గురువారం రాత్రి ఎస్పీ రాహుల్‌హెగ్డే పరిశీలించారు. 500మంది సిబ్బందితో బందోబస్తు ఏర్పాటు చేసినట్లు తెలిపారు. ఆయన వెంట అదనపు ఎస్పీ నాగేశ్వరరావు, జనార్దన్‌రెడ్డి, డీఎస్పీ శ్రీధర్‌రెడ్డి, సీఐలు, ఎస్‌ఐలు సిబ్బంది ఉన్నారు.

సోమప్పలో ఉత్సవాలకు సర్వం సిద్ధం


సోమప్ప ఆలయంలో యజ్ఞ పూజలో పాల్గొన్న ఆలయ చైర్మన్ సత్యనారాయణ తదితరులు

నేరేడుచర్ల : మండలంలోని సోమారం గ్రామ పంచాయతీ పరిధిలోని మూసీ ఒడ్డున గల సోమప్ప దేవాలయంలో శివరాత్రి ఉత్సవాలకు సర్వం సిద్ధం చేశామని ఆలయ కమిటీ చైర్మన్ చిత్తనూరి సత్యనారాయణ తెలిపారు. గురువారం ఆయన సోమప్ప ఆలయంలో జరిగే యజ్ఞ పూజలో పాల్గొన్నారు. అనంతరం ఆయన మాట్లాడుతూ మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి సహకారంతో ఆలయం వద్ద రోడ్డు మరమ్మతులు, తాగునీటి బోరు పనులు పూర్తి చేసినట్లు తెలిపారు. ఆలయానికి వచ్చే భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలుగకుండా ప్రత్యేక క్యూలైన్లు, తాగునీటి సౌకర్యం, టెంట్లు, వైద్య శిబిరం ఏర్పాటు చేశామని అన్నారు. ఉత్సవాలకు మంత్రి ఉత్తమ్‌కుమార్ రెడ్డి హాజరవుతారని తెలిపారు. ఎస్‌ఐ రవీందర్ నాయక్ ఆధ్వర్యంలో 30 మంది పోలీస్ సిబ్బందితో బందోబస్తు ఏర్పాటు చేసినట్లు తెలిపారు. సమావేశంలో జెడ్పీటీసీ రాపోలు నర్సయ్య, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు కొణతం చిన వెంకట్‌రెడ్డి, మున్సిపల్ చైర్మన్ బచ్చలకూరి ప్రకాశ్, ఆలయ కమిటీ వైస్ చైర్మన్ లక్ష్మయ్య, పీఏసీఎస్ చైర్మన్ రంగారెడ్డి, నాయకులు కట్టా రామారావు, బాలమణి, సోములు, రహీం, ప్రవీణ్ తదితరులు ఉన్నారు.

ఇళ్ల స్థలాలు మంజూరు చేయాలని వినతి


డీఏఓ నారాయణకు వినతిపత్రం అందజేస్తున్న ప్రైవేటు టీచర్స్ అసోసియేషన్ నాయకులు

హుజూర్‌నగర్ : అర్హులైన ప్రైవేటు టీచర్లకు ఇందిరమ్మ ఇళ్లు మంజూరు చేయాలని ప్రైవేటు టీచర్స్ అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షుడు గొట్టె నాగరాజు కోరారు. ఈమేరకు గురువారం హుజూర్‌నగర్‌లోని ఆర్డీఓ కార్యాలయ డీఏఓ నారాయణకు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రైవేటు టీచర్లలో 60 శాతం మందికి ఉండటానికి ఇళ్లు లేవని, చాలీచాలని జీతాలతో జీవితం గడుపుతున్నారని, ఫణిగిరి రామస్వామి గుట్ట వద్ద వారికి ఇళ్ల స్థలాలు కేటాయించాలని కోరారు. కార్యక్రమంలో ఆ సంఘం నాయకులు పయ్యావుల ప్రకాష్, ఆంజనేయులు, కవిత, నాగరాజు, కృష్ణకుమారి, విజయ్ కుమార్, నవీన్‌చారి, తమ్మర దివ్య, సతీష్ తదితరులు పాల్గొన్నారు.

ధరణి సహాయ కేంద్రం ఏర్పాటు


ధరణి సమస్యలపై దరఖాస్తు ఇస్తున్న వైస్ ఎంపీపీ బుచ్చిపాపయ్య, తదితరులు

మునగాల : ధరణి సమస్యల పరిష్కారానికి మండల కేంద్రంలోని తహసీల్దార్ కార్యాలయంలో ధరణి సహాయ కేంద్రం ఏర్పాటు చేసినట్లు తహసీల్దార్ వలిగొండ ఆంజనేయులు తెలిపారు. గురువారం ఆయన విలేకరులతో మాట్లాడారు. ధరణి సహాయ కేంద్రాన్ని రైతులు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. కాగా, వైస్ ఎంపీపీ కొలిశెట్టి బుచ్చిపాపయ్య, కాంగ్రెస్ పార్టీ అధికార ప్రతినిధి వేనేపల్లి వీరబాబు, కాంగ్రెస్ పార్టీ నాయకుడు దేవినేని రాము ధరణి సమస్యలపై దరఖాస్తులు అందజేశారు. కార్యక్రమంలో కార్యాలయ సిబ్బంది గవాస్కర్ తదితరులు పాల్గొన్నారు.

శివరాత్రి వేడుకలకు ఆలయాలు ముస్తాబు


చిలుకూరులో ముస్తాబైన శివాలయం


మునగాలలోని చెరువుగట్టు శివాలయం

మునగాల : మహాశివరాత్రి సందర్భంగా మండలంలోని శివాలయాలు ముస్తాబు అయ్యాయి. మండల కేంద్రంలోని చెరువుగట్టు శివాలయం, శ్రీరామలింగేశ్వర హనుమాన్ దేవాలయం, శ్రీమద్విరాట్ పోతులూరి వీరబ్రహ్మేంద్రస్వామి ఆలయం, తాడువాయిలోని శ్రీభ్రమరాంభ మల్లికార్జున దేవాలయంలో మహాశివరాత్రి వేడుకలు నిర్వహించేందుకు ఆలయ కమిటీలు ఏర్పాట్లు పూర్తిచేశారు. ఆలయాలను విద్యుద్దీపాలతో అలంకరించారు. స్వామివారి కల్యాణ మహోత్సవాలకు అధిక సంఖ్యలో హాజరుకావాలని కోరారు.

మఠంపల్లి : మండలంలో శుక్రవారం జరిగే శివరాత్రి ఉత్సవాలకు శివాలయాలు ముస్తాబయ్యాయి. మఠంపల్లి, చౌటపల్లి, రఘునాథపాలెం, యాతవాకిళ్లలోని శివాలయాల్లో శివపార్వతుల కల్యాణం నిర్వహించేందుకు అన్ని ఏర్పాట్లు పూర్తి చేశారు.

చిలుకూరు : శివరాత్రి పండుగకు మండల వ్యాప్తంగా శివాలయాలు ముస్తాబు అయ్యాయి. చిలుకూరు శివాలయంలో శుక్రవారం భద్రకాళి సమేత వీరభద్రస్వామి కల్యాణం నిర్వహించనున్నారు. అదేవిధంగా భక్తులకు అన్నదానం, సంస్కృతిక కార్యక్రమాలు ఉన్నట్లు ఆలయ కమిటీ సభ్యులు తెలిపారు.

ముగిసిన ఎన్ఎస్ఎస్ శిబిరం

గరిడేపల్లి : హుజూర్‌నగర్ ప్రభుత్వ డిగ్రీ కళాశాల ఎన్ఎస్ఎస్ విభాగం 1, 2 ఆధ్వర్యంలో ఏడు రోజుల పాటు రాయినిగూడెం, కల్మల్‌పల్లి గ్రామాల్లో నిర్వహించిన ఎన్ఎస్ఎస్ ప్రత్యేక శిబిరం గురువారం ముగిసింది. ఈ సందర్భంగా శిబిరంలో పాల్గొన్న వలంటీర్స్‌కి కళాశాల ప్రిన్సిపాల్ ఎం.భీమాంజనేయరెడ్డి సర్టిఫికెట్స్ ప్రదానం చేశారు. కార్యక్రమంలో వెంకటేశ్వర్లు, కురుమయ్య, నాగరాజు, శ్రీనివాసరావు, నగేష్, వలంటీర్స్ తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థులకు అల్పాహారం అందజేత

నేరేడుచర్ల : మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 10వ తరగతి విద్యార్థులకు దాత, మాజీ సర్పంచ్ కొణతం సత్యనారాయణరెడ్డి గురువారం అల్పాహారం పంపిణీ కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థులు శ్రద్ధగా చదువుకుని మంచి ఫలితాలు సాధించాలని అన్నారు. ప్రధానోపాధ్యాయుడు బట్టు మధు, స్థానిక నాయకులు యడవెల్లి వెంకట్‌రెడ్డి, స్వామి, చంద్రయ్య ఉన్నారు.